RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి208 పేజీలు 04 బుధవారం14జనవరి2026

# కోర్టు కళ్ళు మూసుకుని అన్నీ జరగనివ్వాలా?





**మన సాక్షి గొంతుక డెస్క్** వీధికుక్కలు కరిచిన ఘటనలకు భారీ పరిహారం చెల్లించాల్సిందేనని రాష్ట్రాలను సుప్రీంకోర్టు మంగళవారం హెచ్చరించింది. గత ఐదేళ్లుగా వీధికుక్కలపై ఆంక్షలు అమలు చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది.డాగ్‌లవర్స్, వాటికి ఆహారం ఇచ్చేవారు కూడా కుక్క కరిచిన ఘటనలకు 'బాధ్యులు' మరియు 'జవాబుదారీగా' ఉంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. గత ఐదేళ్లుగా రాష్ట్రప్రభుత్వాలు నిబంధనల అమలుపై ఉదాసీనంగా వ్యవహరించినందున పిల్లలు లేదా వృద్ధులకు కుక్కకాటు కారణంగా గాయమైనా, మరణించినా భారీ పరిహారం చెల్లించాల్సిందేనని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారు బాధ్యులు, జవాబుదారీగా వ్యవహరించాలని అన్నారు. జంతువులను అంతగా ప్రేమించే వారు వాటిని మీ ఇళ్లకు ఎందుకు తీసుకువెళ్లకూడదని ప్రశ్నించారు.వీటి కారణంగా ప్రజలు భయపడుతున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల పిల్లవాడిపై వీధి కుక్కలు దాడి చేసినపుడు వాటికి ఆహారం పెట్టే సంస్థనే బాధ్యుల్ని చేయాలి. ఆ ప్రాణనష్టానికి ఆ సంస్థ బాధ్యత వహించదా, సమస్య పట్ల మేము కళ్లుమూసుకుని ఉండలా అని జస్టిస్ విక్రమ్ నాథ్ ప్రశ్నించారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ అభిప్రాయాలతో జస్టిస్ మెహతా ఏకీభవించారు"ఈ కోర్టు కళ్ళు మూసుకుని అన్నీ జరగనివ్వాలా?" అని సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్రంగా ప్రశ్నించింది.



# ఆవేశంలో దొర్లిన మాటలు...

**మన సాక్షి గొంతుక డెస్క్** కాంగ్రెస్ శ్రేణులుమాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వ్యాఖ్యలనుఉపసంహరించుకోవాలని, సీఎం రేవంత్‌కు బేషరతుగా క్షమాణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రచ్చ ఉద్రిక్తం అవుతున్న క్రమంలో తన వ్యాఖ్యలపై తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. తాను అలా మాట్లాడి ఉండకూడదని అన్నారు. తన మాటలను ఉపసంహరించుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఏదో ఆవేశంలో అలా అనేశానని వివరణ ఇచ్చారు."ఆవేశంలో ఉన్నప్పుడు కొన్ని మాటలు జారిపోతాయి. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారిని గౌరవించే వ్యక్తిని నేను. సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకోవడంలో నాకు ఎలాంటి సమస్య లేదు," అని తలసాని అన్నారు.అయితే సికింద్రాబాద్ ప్రాంతంపై జరుగుతున్న పరిపాలనా మార్పులపై మాత్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# లక్షకు పైగా యూఎస్ వీసాల రద్దు..



**మన సాక్షి గొంతుక డెస్క్** భద్రతా కారణాలు, చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘనల నేపథ్యంలో యూఎస్ విదేశాంగ శాఖ ఏడాది కాలంలో ఏకంగా 1,00,000 కంటే ఎక్కువ వీసాలను రద్దు చేసినట్లు ప్రకటించింది.రద్దు చేసిన వాటిలో దాదాపు 8,000 విద్యార్థి వీసాలు, 2,500 ప్రత్యేక వర్క్ పర్మిట్లు ఉండటం గమనార్హం. క్రిమినల్ రికార్డులు లేదా చట్టపరమైన నిబంధనలు అతిక్రమించిన విదేశీ పౌరులపై చేపట్టిన చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

# అధికారులు తమ తీరు మార్చుకోవాలి

మన సాక్షి గొంతుక డెస్క్ జవాబుదారీతనానికి సంబంధించిన రియల్ గేమ్ ఇప్పుడు ప్రారంభమయిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. "అధికారులు తమ తీరు మార్చుకోవాలి. మీరేం చేయాలో నేను చెబుతున్నాను. ఒత్తిడి చేస్తున్నాను. ఇంకా మీలో మార్పు రాకపోతే ప్రజలతో ఒత్తిడి చేయించాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మైనారిటీ వెల్ఫేర్, మున్సిపల్, ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖలు సీఎ?అబశ్రీశ్రీసఎస్ నిధులను సక్రమంగా ఉపయోగించడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. "ఒకవైపు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే, కేంద్రం ఇచ్చే నిధులను ఖర్చు చేయడానికి ఏమిటీ సమస్య?సఎస్ నిధులు ఖర్చు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులు, కలెక్టర్లదే. ఈ ఏడాది మార్చి 15 నాటికి ఈ నిధులు మొత్తం ఖర్చు చేయాల్సిందే"నంటూ మరోసారి ఆయన డెడ్‌లైన్ విధించారు.




# ఆధార్ ఓటీపీ చెల్లదు..

**మన సాక్షి గొంతుక డెస్క్** బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సులభతరం చేసే దిశగా భారత రిజర్వ్ బ్యాంక్ కీలక అడుగు వేసింది. కస్టమర్లను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చే ప్రక్రియ (ఆన్‌బోర్డింగ్) వేగంగా, సులభంగా, డిజిటల్‌తో పాటు భౌతిక మార్గాల్లో కూడా అందుబాటులో ఉండేలా కేవైసీనిబంధనల్లో పలు సవరణలనుప్రకటించింది.మార్పులు ముఖ్యంగా గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల ప్రజలకు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పెద్ద ఊరటగా నిలవనున్నాయి.ఆర్‌బీఐ (కేవైసీ) (సవరణ) ఆదేశాలు-2025 ప్రకారం, ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ, వీడియో కేవైసీ డిజిలాకర్ ద్వారా పత్రాల వినియోగాన్ని మరింత సరళీకరించారు. డీబీటీ, ఈబీటీ, పీఎంజేడీవై వంటి పథకాల ద్వారా తొలిసారిగా బ్యాంకింగ్ సేవల్లోకి అడుగుపెడుతున్న వారికి అడ్డంకులు తగ్గించడమే ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశం. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను విస్తరించడమే లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ఆర్బీఐ స్పష్టం చేసింది.

# మహారాష్ట్రలో మేకల బ్యాంక్...





**మన సాక్షి గొంతుక డెస్క్** ఏ బ్యాంకైనా రుణంగా డబ్బు ఇస్తుంది. కానీ మహారాష్ట్రలోని ఓ బ్యాంక్ మాత్రం మేకలను ఇస్తుంది. నగదు బదులు మేకల లావాదేవీలు చేస్తూ మహిళలకు వరంగా మారుతోంది. మహారాష్ట్ర జల్గావ్ సమీపంలోని చాలీస్గావ్అబశ్రీశ్రీలో 'గోట్ బ్యాంక్ణ మహిళల సంక్షేమానికి పాటుపడుతోంది. 300 మందికిపైగా పేద వితంతువులు, భూమిలేని భూమిలేని మహిళకు మేకలను పంపిణీ చేసింది. దీని ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందుతున్నారు. ఈ మేకల బ్యాంకును పూణేలోని సేవా సహయోగ్ ఫౌండేషన్ నిర్వహిస్తుంది.ఈ రకమైన రుణం తీసుకోవడానికి వచ్చే మహిళలకు వ్యవసాయం, పశు పోషణలో శిక్షణ ఇస్తుంది. ఆ తర్వాత మేకను ఉచితంగా ఇస్తారు. కానీ ఓ కండీషన్ పెట్టింది. 6 నుంచి 9 నెలల తర్వాత మేకకు పిల్లలు పుడితే, అందులో ఒకదాన్ని బ్యాంకుకు డిపాజిట్‌గా తిరిగి ఇవ్వాలి. అది పెద్దయ్యాక, స్వయం ఉపాధి కోసం మరొక కొత్త సభ్యురాలికి బ్యాంక్ అధికారులు ఇస్తారు. ఇది మహిళలకు ఏటీఎంగా మారింది.



# శివ యాదవ్ కు లక్ష్మారెడ్డి పరామర్శ

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మొహబత్ నగర్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ... పార్టీ కోసం నిరంతరం శ్రమించే యువ నాయకుడు, దివ్యాంగుడు శివ యాదవ్ ను పరామర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇటీవల మూడు చక్రాల బండి స్లీప్ కావటంతో మణికట్టు వద్ద గాయమైనది.కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారు... శివ యాదవ్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శివ యాదవ్ బాగా కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని కేఎల్ఆర్ కితాబు ఇచ్చారు.త్వరగా కోలుకోవాలని... మళ్లీ పార్టీకి తనదైన సేవ చేయాలని యాదవ్ ను లక్ష్మారెడ్డికోరారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సందడిగా సంక్రాంతి ముగ్గు పోటీలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** సంక్రాంతి పండగను పురస్కరించుకొని చైతన్యపురి డివిజన్ లో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాశ్, ఫనిగిరి కాలనీ లక్ష్మీనరసింహ స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు మంగళవారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన మహిళలకు వారు బహుమతులు అందజేశారు. చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరీ జిల్లాలని లక్ష్మీ నరసింహ స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని పండగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, సెక్రెటరీ కనకరాజు, తోట శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, కెవి స్వామి, గన్ మెన్ శ్రీనివాస్, పోలీస్ శీను, అంజిబాబు, శ్రీహరి, కామేష్, తరుణ్, భరత్ బాబు, బొట్టు నిఖిల్, శివ, మణికంఠ, మల్లికార్జున యాదవ్, గణేష్, గని, మహేష్, నాగరాజు ఉన్నారు.

# కైట్ ఫెస్టివల్ లో జాగ్రత్తలు పాటించాలి .



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని లేమూరు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ ఎలుక మెఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని లేమూరు గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

# రేషన్ షాప్ లో బియ్యం కేంద్ర ప్రభుత్వం ది.సోకు మాత్రం రాష్ట్రానిది.



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)** రాష్ట్రంలో రేషన్ షాపుల గురించి కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి సరికాదని పేర్కొన్నారు,రేషన్ షాప్ లలో ఇస్తున్నటువంటి బియ్యం కేంద్ర ప్రభుత్వానిది 5 కిలోల బియ్యం, రాష్ట్ర వాట కేవలం 1కిలో మాత్రమే. ఈరోజు రేషన్ షాప్ లో బ్యాగుల పంపిణీ చేస్తున్నారు అందులో కేవలం ముఖ్యమంత్రి ఫోటో, ఉత్తంకుమార్ రెడ్డి ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే పెట్టడం కరెక్ట్ కాదని హెచ్చరిస్తున్నాం రేషన్ షాపులలో నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాల్సిందే అని కూడా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో తగిన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం. రైతులను మభ్యపెట్టి రైతుబంధు ఎగనాము పెట్టిన నీకు మున్సిపల్ ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్తారని కూడా హెచ్చరిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ నివాసి మోటం సాయిలమ్మ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. సాయిలమ్మ మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ వెంటనే స్పందించారు. వారి నివాసానికి చేరుకుని సాయిలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారిని ఓదార్చారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయిలమ్మ అంత్యక్రియలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, సర్పంచ్ ప్రవీణ్ మానవత్వాన్ని చాటుకున్నారు. తన వంతు సాయంగా రూ.10,000 నగదును తక్షణ ఆర్థిక సాయం క్రింద కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కి సాయిలమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో

# ముగ్గుల పోటీలు..



**మన సాక్షి గొంతుక,జనవరి 13. పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు** బూర్గంపహాడ్ మండలం, సారపాక పట్టణం, గాంధీనగర్లో గల శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం.. అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ రమేష్.. పాల్గొని మాట్లాడుతూ.. పరశురాం పరివార్ చేసే కార్యక్రమాలు చాలా మంచి గొప్ప కార్యక్రమాలని అభినందించారు.. ముందు ముందు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేయాలనీ ఆశాభావం వ్యక్తం చేసారు..అలాగే ఈ పోటీలకు పరశు రాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ.... సంస్థ స్థాపించినప్పటి నుండి మంచి మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని, ముందు,ముందు కూడా మంచి మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో పరుశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కరకు ప్రసాద్, జనసేన పార్టీ కసన అంకబాబు, శ్రీ గాయత్రి జ్యోతిష కేంద్రం దేవులపల్లి సాయి కిరణ్ శర్మ గారు, ఆలయ అర్చకులు వెల్ది శివ సాయి శర్మగారు, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, జడ్జిలు శుభశ్రీ (అడ్వకేట్), ప్రభవతీ, పరశురాం పరివార్ సభ్యులు హనుమంతు, భవానీ, శ్యామల, ప్రమీల, జయ, ఇందు, నాగలక్ష్మి, నాగ దేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతా నియమాల అవగాహన సదస్సు...

**మన సాక్షి గొంతుక, జనవరి 13,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.** అశ్వాపురం మండల కేంద్రంలో గల దోసపాటి రంగారావు, భారతి గార్ల ఫంక్షన్ హాల్ నందు మంగళవారం.. రోడ్డు భద్రత నియమాల అవగాహనలో భాగంగా ఈరోజు నుంచి 24వ తేదీ వరకు జరుగుతున్న ాతీతీఅజవ –ాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేసారు..ఈ కార్యక్రమానికి ఎస్డిపిఓ మణుగూరు రవీందర్ రెడ్డి హాజరై రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు.. అదే విధంగా ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని తమ కుటుంబాల వలె ఎవరూ ఇబ్బంది పడకూడదు అని తగిన రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఉప సర్పంచ్ తుళ్లూరుప్రకాష్ రావు, తిరుమల గూడెం సర్పంచ్ జాను, చిందిర్యాలగూడ సర్పంచ్ శ్రీమతి కురుసం అలివేలు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు వ్యాపారస్తులు యువకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన-టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్



**(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక)** ముఖ్య అతిథిగా పాల్గొన్న అంతర్గాం తహాశీ సిల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి తూము రవీందర్ పటేల్, తిరుపతి అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా నిర్వహించేటువంటి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తెలుగు సాంప్రదాయపరంగా సంక్రాంతి పండుగకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొనడం జరిగిందని ఈ పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అంతర్గాం తహాశీ ల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్,ఉప సర్పంచ్ ఉషా,వార్డు మెంబెర్స్, అంతర్గాం తహాశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్,ఎపిఎం సదానందం,సీ సీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, మహిళలు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీల ప్రారంభం -- పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)**స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్ణ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం...పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని సన్మానించిన పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెండ్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు శ్రీరాముల యాదవ్, జిల్లా అధ్యక్షులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, దేశ్య నాయక్, రవి నాయక్, భాస్కర్, సురేష్, మోహన్, తో పాటు గ్రామంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది




## సర్పంచ్ ఉప సర్పంచ్ సన్మాన కార్యక్రమంలో, పాల్గొన్న మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి జనవరి 13 మన సాక్షి న్యూస్:**సత్తుపల్లి పట్టణంలో రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ని రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి.సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. కిరణ్ కుమార్ ని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గుర్రం శ్రీను, భూక్య అంజయ్య, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆత్మీయ సత్కార సమావేశం లో పాల్గొన్న మంత్రివర్యులు పొంగులేటి, ఎంపీ రామసహాయం,




**సత్తుపల్లి జనవరి 13 మన సాక్షి న్యూస్:**ముగ్గుల పోటీలను తిలకించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్లకు ఆత్మీయ సత్కార సమావేశం లో పాల్గొన్న మంత్రివర్యులు పొంగులేటి, ఎంపీ రామసహాయం, టీ జి ఐ డి సి,చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.

అశ్వారావుపేట,నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు మెంబర్లకు ఆత్మీయ సత్కార సమావేశం లో ముఖ్య అతిథులుగా పాల్గొని సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేసి గ్రామాల్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని సూచించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి. టీ జి ఐ డి సి,ఛైర్మెన్ మువ్వా విజయబాబు , ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి సి, అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న . ఈ కార్యక్రమం ముందు సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీకి పెద్ద ఎత్తున వేలాది మందిగా తరలివచ్చిన ఆడబిడ్డలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, ముఖ్యంగా సంక్రాంతి పండుగ రైతన్న ఇంటికి పంట చేరడంతో వారి ముఖంలో ఆనందాన్ని తీసుకొస్తుంది అని, అందుకే పల్లెల్లో అందరూ సంతోషంగా పండుగను ఘనంగా నిర్వహిస్తారు అని, ఆడబిడ్డ వేసే ముగ్గుల్లో విభిన్నపద్ధతులు, సంస్కృతులు, ఆచారాలు, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు శ్రేయస్కరమైన అనేక సందేశాలు ఇచ్చే ఆకర్షణీయమైన ముగ్గులు కళాత్మకంగా ఉన్నాయి అని, ఆ ముగ్గులను చూస్తుంటే ఆడబిడ్డల శక్తి అర్థమవుతుంది అని మెచ్చుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో దమ్మపేట, ఏ యం సి,చైర్మన్ వాసం రాణి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా మరియు జారే ఆదినారాయణ,అభిమానులు పాల్గొనడం జరిగినది.



## శ్రీ గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవం కరుణ పండుగగా ఆర్ ఎఫ్ సి ఎల్

**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** శ్రీ విశ్వవసు నామ సంవత్సరం, పుష్య మాసం, దశమ మంగళవారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఆర్ ఎఫ్ సి ఎల్ లో శ్రీ గోదా రంగనాయక కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాండూరి పవనాచార్యులు మరియు 8 మంది అర్చకుల మంత్రోచ్చనులతో కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగినది. అనంతరం గోదా కళ్యాణం ప్రాముఖ్యత, భక్తి ఉద్యమ చిహ్నం, ధనుర్మాస ఉత్సవ ప్రాముఖ్యత, దివ్య వివాహం, శుభప్రదం గురించి వివరించిన పవనాచార్యుల వ్యాఖ్యానం భక్తులందరినీ ఆకట్టుకున్నది.అనంతరం భక్తి పాటలతో, నృత్య ప్రదర్శన నిర్వహణ అందర్నీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. కళ్యాణ అనంతరం కమిటీ నిర్వాహకులచే మహా అన్నప్రసాదం (అన్నదానం) నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో,కొమురవెల్లి లింగమూర్తి తాతినేని నరసింహారావు, రాజారాం,అర్జున్ రావు ,బయ్యపు.ప్రభంజన్ రెడ్డి ,ఉప్పరి రమణయ్య బూర్ల శ్రీనివాస్ ప్రణీత్ పాల్గొన్నారు.



## 44వ డివిజన్లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**(గోదావరిఖని పట్టణం)( మన సాక్షి గొంతుక)** రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ మేడం ఆదేశాల మేరకు 44వ డివిజన్లోని విట్టల్ నగర్ లో పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్లోని చెట్ల పొదలను మరియు ప్రధానాలను శుభ్రపరచడం జరిగింది డివిజన్ ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో గాని కాలువలో గాని వేయరాదని డిసి వెంకటేశ్వర్లు కోరడం జరిగింది. డిసి నాయనీ వెంకటేశ్వర్లు వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం పారిశుద్ధ్య పర్యవేక్షకులు సుగుణాకర్ రెడ్డి ఆడెపు శ్రీనివాస్ బండారి రవి యూసుఫ్ ఉమామహేశ్వర్ సారయ్య పాల్గొన్నారు



## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో, సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు సన్మానం :

**సత్తుపల్లి జనవరి 13 మనస్సాక్షి న్యూస్:**సత్తుపల్లి పట్టణంలో, రాణి సెలబ్రేషన్ నందు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ అభినందన సభలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయిని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి. కిరణ్ కుమార్, మంగాపురం సర్పంచ్ దుగ్గి దేవర నాగ నరసింహారావు, చింటూ, అంజయ్య, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు

మన సాక్షి గొంతుక
బుధవారం 14 జనవరి 2026

# సంక్రాంతి సంబరాల్లో దేప సురేఖ భాస్కర్ రెడ్డి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లిదేప సురేఖ భాస్కర్ రెడ్డి లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి లిసంక్రాంతి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. కాలనీలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సంక్రాంతిని 'కోతల పండుగ' అని కూడా పిలుస్తారు. చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ, ఆ ఆనందాన్ని ప్రకృతితో పంచుకుంటారు. రైతులు తమ శ్రమ ఫలించినందుకు కృతజ్ఞతగా సూర్యభగవానుడికి నైవేద్యాలు సమర్పిస్తారు.ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూలతో అలంకరిస్తారు. ఇది లక్ష్మీ దేవికి ఆహ్వానం పలుకుతుందని నమ్మకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ ప్రెసిడెంట్, చంద్రశేఖర్ , టి ఎన్ జి ఓ ఎస్ ప్రెసిడెంట్ చిలక నరసింహారెడ్డి, తోట శ్రీనివాస్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఐతరాజు అంజయ్య, ప్రెసిడెంట్ సెక్రటరీలు, వంశీ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రామారావు ,సంజీవరెడ్డి, గట్ల రవీంద్ర,మధు, తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగా స్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, సైదులు, మరియు తదితరులు పాల్గొన్నారు...





## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట- విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్

,(రామగుండం పట్టణం)( మన సాక్షి గొంతుక) అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ అధికారి శంకర్ మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రతి ఊరిలో ని గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యల మీద, విద్యుత్ ద్వారా హాని కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ మీ గ్రామంలో ఇప్పుడు మాకు వివరించినటువంటి మీ సమస్యలు, మిగతాఎలాంటి సమస్యలు ఉన్న మేము తక్షణమే మీ సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలుపటం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ తెలిపారు. అనంతరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆశ శంకర్ ను గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఉషా, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి అంకం రవి, సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్ లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాట్ల లో నిమగ్నమైన పాలకవర్గం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు... తుక్రాఖుర్దు గ్రామ సర్పంచ్ రాజు గల్లూరి మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తాం అంటూ డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల సమస్యలు, ఎలాంటివి మా దృష్టికి వచ్చిన వెంటనే మా పాలకవర్గం పూర్తిగా వార్డులలో తిరుగుతూ సమస్యలు పరిష్కారం చేయడమే గ్రామ లక్ష్యంగా ముందుకు కొనసాగుతాం మండల కేంద్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు పనులలో.. గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు దగ్గరుండి పనులు చూసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడాపోటీలు : ఎస్సై సుధీర్ రావు



**మన సాక్షి గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి//రమాపతి రావు** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎస్సై సుధీర్ తెలిపారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ని రాయికల్ ఎస్సై సుధీర్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను చుడుతూ వారం రోజులపాటు కొనసాగుతుందన్నారు.యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువతవిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని మండల కేంద్రాలలో టార్చ్ర్యాలీ కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ,జగిత్యాల జిల్లా డి వై ఎస్ ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుర్రె రమేష్,పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్,రాజేష్,బత్తిని భూమయ్య,కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్,ఆమెత్యు కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య,కుంబాల శ్రీనివాస్, నాయకులు మహిపాల్,దివాకర్,భూమా గౌడ్, మున్నా,రవి కాంత్, శ్రీధర్,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



## రాచులూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాసులూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తీగమల సుమలత కృష్ణ ఆధ్వర్యంలో బాల బాలికలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది అనంతరం క్రికెట్ కబడ్డీ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం పెద్దలు యువత గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆడదుడలు పుట్టడం హర్షనీయం

### ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సంపత్ రావు



**మన సాక్షి గొంతుక జనగామ మండలం**లోని కళ్యాణ్ నగర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగినది. శిబిరమును గ్రామ ఉపసర్పంచ్ మాలోతు సిద్దులు,స్థానిక పాలకేంద్ర అధ్యక్షులు రజనీకాంత్ ప్రారంభించడం జరిగినది.ఈ శిబిరమునకు 58 పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ శ్రీకాంత్ గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారిసంపత్ రావు మరియు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దేవేందర్ హాజరైనారు కార్యనిర్వహణ అధికారి సంపత్ రావు మాట్లాడుతూ కళ్యాణ్ నగర్ గ్రామంలో లింగ నిర్ధారణ చేసినటువంటి సెమెన్ ను గోపాలమిత్ర వద్ద నుండి ఒకే రైతు ఉపయోగించుకొని సుమారు 10 ఆడదుడలను పొందడం హర్షనీయమని అదే విధంగా ఇంత చిన్నదైన కళ్యాణ్ నగర్ లో చాలామంది రైతుల వద్ద కేవలం ఆడదూడలు పుట్టే సెమెన్ చాలామంది రైతులు గోపాలమిత్ర వద్దనుండి ఉపయోగించుకొని ఎక్కువ రైతులు ఆడదుడలను పొందడం జరిగినది. స్వయంగా మేము చూసి ఎంతో సంతోషించామని ఇక్కడి రైతులకు కూడా చాలా సంతోషంగా ఉన్నారని మిగతా గ్రామా రైతులకు కూడా ఈ విధంగా గోపాల మిత్రుల సేవలు వినియోగించుకుని ఆడదుడలు పొందాలని అదేవిధంగా పాడిపశులకు పచ్చ గడ్డి అందుబాటులో ఉండే విధంగా చూసుకొని అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ పాడి రైతులు గ్రామాలలో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూడు నిలువని పశువులు ఏమైనా ఉంటే పశు వైద్య శిబిరాలలో వాటిని డాక్టర్ ద్వారా వ్యాధి నిర్ధారణలు చేయించుకొని సకాలంలో చూడలిచ్చే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఇట్టి శిబిరానికి స్థానిక విజయ డైరీ అధ్యక్షులు నీల రజనీకాంత్ పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా సూపర్వైజర్ ఏళ్ల జయపాల్ రెడ్డి గోపాల మిత్రులు కే పరశురాములు, ఈ అబ్బయ్య, పశు వైద్య సిబ్బంది నరసింహులు ,నజీరు మరియు గ్రామ వార్డు సభ్యులు సిహెచ్ వీరస్వామి స్థానిక పాలకేంద్ర కార్యదర్శి కన్నబోయిన శ్రీకాంత్ మరియు పాడి రైతులు పాల్గొని ఈ శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్న జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి13** దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "ూతీతీఱఙవ ూశ్రీఱఙవ" (అరైవ్ అలైవ్) అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా ప్రారంభమైంది.జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్ల మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. "ూతీతీఱఙవ ూశ్రీఱఙవ" కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుతమైన వాహన వినియోగంపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది.చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కూల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, గ్రామ సర్పంచ్ దయాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**,దబ్బకుంటపల్లి గ్రామంలో నూతన వీధిలైట్లను సర్పంచ్ కొంతం చంద్రకళ స్వామి మంగళవారం ఏర్పాటు చేశారు. కొన్నిరోజులుగా వీధిలైట్లు వెలగకక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని సదరు సమస్య పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లును ఏర్పాటు చేశారు. సర్పంచ్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బండకింది చంద్రమౌళి ,వార్డు సభ్యులు నీలంసిద్దులు,ఎలక్ట్రీషియన్రాములు,వాటర్మెన్యాదయ్య,శంకరయ్య,ఎదులఅశోక్,చంద్రయ్య,సోమయ్యమరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి13 జిల్లా** కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిచే టేబుల్ క్యాలెండర్ మరియు వాల్ క్యాలెండర్ , ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారితో ఆవిష్కరించడం జరిగినది .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధికారులకు వారి కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి, కనుమ శు భాకాంక్షలు తెలిపారుప్రెసిడెంట్ నాగభూషణం సెక్రటరీ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ ఎల్లయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ వేణు వైస్ ప్రెసిడెంట్ మహేష్ సౌజన్య మధులత గంగాధర్ యాదగిరి నాగరాజు జెంట్ సెక్రెటరీ బాల నరసయ్య శిరీష స్వరూ రాథోడ్ సాయిలు సుదర్శన్ ఆర్గనైజర్ సెక్రెటరీ యాదగిరి రాజశేఖర్ రామచంద్ర రాజు బాల రెడ్డి సుధాకర్ నరేందర్ మహేష్ మహేష్ కిష్టయ్య లింగేశ్వర్ హరి ప్రసాద్ వారితోపాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్ శ్రీనివాసరావు జగదీశ్వర్ అనిల్ కుమార్ మరియు వివిధ శాఖలకు చెందిన హెచ్ డి అందరూ పాల్గొని ఈ క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంత చేయడం జరిగినది

## విద్యుత్ డివిజన్ సబ్ డివిజన్ మార్పులను వినియోగదారులు గమనించండి.

**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**కొత్త విద్యుత్ కనెక్షన్ కొరకు మీ సేవలో దరఖాస్తు చేసే వినియోగదారులు ఖమ్మం డివిజన్ బదులు మధిర డివిజన్ అని,పెద్దగోపతి సబ్ డివిజన్ బదులు బోనకల్ సబ్ డివిజన్ అని దరఖాస్తు చేసుకోవలసిందిగా మధిర బోనకల్ విద్యుత్ శాఖ ఏడి ఆనంద్,చింతకాని ఏఈ చావా శ్రీధర్ విద్యుత్ వినియోగదారులకు తెలియజేసినారు.చింతకాని మండలం మధిర సబ్ డివిజన్ కు మార్చడం వలన కొన్ని మార్పులు జరిగినాయని, అదేవిధంగా ఈ క్రింది విధంగా టోల్ ఫ్రీ నెంబర్లు ఉంటాయని వారు తెలిపారు.చింతకాని మండల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఈ విధంగా సంప్రదించవచ్చు.

టోల్ ఫ్రీ నెంబర్ - 1912

విద్యుత్ శాఖ వాట్సాప్ - 7901628348

టీజీనపీడీసీల్ యాప్ - కన్స్యూమర్ గ్రీవెన్స్.

## జుక్కల్ మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, భోగి,సంక్రాంతి, కనుమ, శుభాకాంక్షలు.



**మన సాక్షి గొంతిక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 13**కామారెడ్డి జిల్లా మకర,సంక్రాంతి పర్వదినం సందర్భంగా జుక్కల్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు జుక్కల్ సర్పంచ్ సావిత్రి -సాయ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను అయన వివరించారు. 'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జుక్కల్ నియోజకవర్గ లకు సంక్రాంతి కనుమ, శుభాకాంక్షలు..



**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 13**కామారెడ్డి జిల్లా మకర,సంక్రాంతి పర్వదినం సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ప్రజల కు బిచ్కుంద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను అయన వివరించారు. 'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటిని, శాలువాతో సత్కరించిన, చింతల శ్రీనివాస్:

**సత్తుపల్లి జనవరి 13 మన సాక్షి న్యూస్:**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గౌరవనీయులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, మర్యాద పూర్వకంగా కలిసిన సత్తుపల్లి ఏరియా జెనరల్ మేనేజర్ శ్రీ చింతల శ్రీనివాస్.సత్తుపల్లి, రాణి ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయితీ సర్పంచలను సన్మానించడానికి విచేసిన తెలంగాణ రాష్ట్ర గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ చింతల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించడం జరిగింది. సత్తుపల్లి ఏరియా లో సింగరేణి కార్యకలాపాల గురించి చర్చించడం జరిగింది.

## నిత్యము సేవ చేయాలనే సంకల్పంతో ప్రతిరోజు బియ్యం పంపిణీ



**(గోదావరిఖని పట్టణం) (మన సాక్షి గొంతుక)** పాలకుర్తి మండలం నిరుపేద వికలాంగులకు బియ్యం పంపిణీ......బుస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ బూసశ్రావణి పుట్టినరోజు సందర్భంగా కన్నాల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది.. కాసర్ల రాజేశ్వరిఏ బుజ్జక్క మొదటి వార్డులో పదిమంది కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది... పండగపూట తమకు సంతోషాన్ని ఇచ్చినందుకు బూస శ్రావణి ప్రదీప్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.. ఇలాంటి కార్యక్రమం ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.. అనే పదాన్ని సార్థకం చేసినట్లు అవుతుందని దేవి లక్ష్మీ నరసయ్య అన్నారు..

# ప్రజాసేవకు ఎల్లప్పుడు సిద్ధం....



**మన సాక్షి గొంతుక: జనవరి 13..పినపాక ప్రతినిధి,గద్దల నాగేశ్వరరావు..**అశ్వాపురం మండల ప్రజల సమస్యల పరిష్కారం దిశగానే తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశ్వాపురం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశ్వాపురం గ్రామపంచాయతీ లోని ప్రజలు తనపై చూపిన ఆదరణ నేనెన్నటికి మరిచిపోనన్నారు. గడిచిన సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తనకు సర్పంచ్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ధీటుగా తనను ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని ప్రజా తీర్పును తాను ఎల్లప్పుడూ శిరసా వహించి గౌరవిస్తానన్నారు. ఎన్నికలలో ఓటమిపాలైనందుకు కృంగిపోలేదని తనకు వచ్చిన ఓట్లను చూసి గర్వపడ్డానన్నారు. అధికార పక్షం ఓటర్లను ఎన్నో విధాలుగా ప్రలోభాలకు గురిచేసి గెలిచేందుకు అనేక వ్యూహాలు రచించినా వాటన్నింటినీ ఎదుర్కొని ప్రజలు తనకు ఓట్లు వేశారని, ఓటమిని స్పోర్టివ్ గా తీసుకొని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా బిఆర్ఎస్ పార్టీ అండదండలతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని 24 గంటలు ఏడు రోజులు ఎప్పుడైనా తనకు సమస్య తెలియజేస్తే మీ సేవకుడుగా కంకణబద్ధుడనై మీ ముందు ఉంటానన్నారు.న్యాయవాద వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తున్న చందులాల్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. విద్యావంతుడు చిన్న వయసులోనే రాజకీయాల పట్ల మక్కువతో బిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఉప సర్పంచ్ గా ఎన్నికై పంచాయతీ అభివృద్ధికి అనేక విధాలుగా పాటుపడిన వ్యక్తి చందు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటమిని చవిచూసినప్పటికీ ఎక్కడ మానసికంగా కృంగిపోకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యన తిరుగుతూ ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని ఆయన తెలపడం మరో విశేషం. ప్రజలు ఆదరించిన తీరుకు ఎల్లప్పుడూ వారికి జవాబుదారీ గానే ఉంటానని ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

# అబుదాబీ బాప్స్ హిందూ మందిర దర్శనం -- ఆధ్యాత్మిక ఉల్లాసం



**షాద్‌నగర్, జనవరి 13 (మన సాక్షి గొంతుక)**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీలో నిర్మాణమైన బాప్స్ శ్రీ స్వామినారాయణ హిందూ మందిరాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తిభావంతో దర్శించుకున్నారు. ఈ పవిత్ర సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, కూడా ఆయనతో పాల్గొనడం విశేషం.దేవాలయ ప్రాంగణంలో నెలకొన్న దివ్యమైన ప్రశాంతత, భక్తి పారవశ్యం మనసును ఆధ్యాత్మికంగా ఉద్వేగపరిచిందని శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి భావోద్వేగంతో తెలిపారు. ఒక ముస్లిం దేశంలో ఇంత వైభవోపేతమైన హిందూ దేవాలయం నిర్మించబడటం -- భారతీయ సంస్కృతి యొక్క సర్వమత సమభావం, సహనశీలత, సామరస్య సిద్ధాంతాలకు నిలువెత్తు సాక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ చారిత్రక మందిర నిర్మాణానికి మార్గదర్శనం అందించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన శ్రీ శ్రీవర్ధన్ రెడ్డి, ఈ దేవాలయం భారతీయ శిల్పకళా వైభవానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు.మందిరంలో ప్రతిష్ఠించబడిన శ్రీ రాధా–కృష్ణులు,జగన్నాథ–బలభద్ర–సుభద్రలు, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయులు, అయ్యప్ప స్వామి, శ్రీ స్వామినారాయణ మహారాజ్ మూర్తులు భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసాదిస్తున్నాయని ఆయన కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా హిందూ ధర్మం యొక్క గాఢతను, భారతీయ సంస్కృతి మహోన్నతతను ప్రకటించే అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ మందిరం శాశ్వతంగా నిలుస్తుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,భక్తి శ్రద్ధలతో అభివ్యక్తం చేశారు. ఈ దర్శనం తమ కుటుంబానికి జీవితకాలం మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించిందని ఆయన తెలిపారు.

# మణుగూరు మనుగడకై ఏఐటియుసి పోరాటం.



**(గోదావరిఖని పట్టణం )(మన సాక్షి గొంతుక )**సింగరేణి సొత్తు సంస్థ కే దక్కాలిఅధికారులకు పి.ఆర్.పి వెంటనే చెల్లించాలి – వారి పోరాటానికి ఏఐటియుసి మద్దతు.కే.సి.హెచ్.పి లో జరిగిన గేట్ మీటింగులో ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య సింగరేణి మణుగూరు ఏరియా లోని ఓసి టు డీపుసైడ్ బొగ్గు బ్లాకును సింగరేణికే ఇవ్వాలని మణుగూరు మనుగడకి ప్రభుత్వం దోహదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య పేర్కొన్నారు . మంగళవారం కే సి హెచ్ పి లో జరిగిన గేట్ మీటింగులో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కార్మికుల సంక్షేమం పట్ల ఏఐటియుసి చిత్తశుద్ధితో సింగరేణి యాజమాన్యాన్ని ఒత్తిడి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ కు తాత్కాలిక చైర్మన్ నియమించడం ద్వారా కార్మికుల సమస్యలు పెండింగులో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి పర్మినెంట్ చైర్మన్ నియమించాలని కోరారు. సింగరేణి మణుగూరు ఓసి డిపుసైడు బ్లాకు సింగరేణికి ఇవ్వకుంటే ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మరియు అన్ని కార్మిక యూనియన్ల ను ఐక్యం చేసి పోరాటం ద్వారా సాధించు కుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సింగరేణి అధికారులకు పీఆర్పీ వెంటనే చెల్లించాలని అధికారులు చేస్తున్న పోరాటానికి ఏఐటియుసి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. అధికారులకు రావాల్సిన పిఆర్పీని ఎందుకు చెల్లించలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ గారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఏఐటియుసీ కి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ యం వి రామ నర్సయ్య అసిస్టెంట్ సెక్రటరీ మేకల ఈశ్వర్ రావు ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, అదర్ల సురేందర్, బ్రాంచి నాయకులు దండు విజయ్ కుమార్ కే.సి.హెచ్.పి పిట్ సెక్రటరీ జి.శ్రీనివాస్ బేస్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ రవికుమార్ యూనియన్ డెలిగేట్స్ రవి శంకర్ ఉడుత శివ జి. వి. రావు యం. కిషోర్ బాబు వి. వి. సత్యనారాయణ కార్తీక్ లోద్ యాస్కె వలి గౌస్ పాషా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# గృహ జ్యోతి బాండ్లను పంపిణీ చేసిన విద్యుత్ అధికారులు

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి13** నర్సాపూర్ మండల పరిధిలో ప్రజా బాట కార్యక్రమంలో భగంగా విద్యుత్ శాఖ నుండి వెంకట్రామ్ రెడ్డి ఏడి నర్సాపూర్ మరియు ఎ.ఇ. నర్సాపూర్ గారు చిన్న చింతకుంట గ్రామాన్ని సందర్శించి గృహ జ్యోతి బాండ్లు పంపిని చేసారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ ప్యాట సరిత మహేష్, వూప సర్పంచ్ వజ్జ పెంటయ్య, వార్డు సభలు జన్మల యాదగిరి, గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, లైన్ మెన్ ఆంజనేయులు తదితరులు పల్గొన్నారు

# ఆకస్మికంగా బెల్ట్ షాపులు తనిఖీ



**మన సాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణాపూర్**పట్టణం లోని గాంధీ నగర్, రామ్ నగర్,కనకదుర్గ కాలనీ, =ఖ–4 గడ్డ, శాంతి నగర్, అబ్రహం నగర్, లెనిన్ నగర్, జోడుపంపుల ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా,చైతన్య కాలనీ, తిలక్ నగర్ మొదలగు కాలనీలలో ఏక కాలంలో తనిఖీలు చేపట్టిన రామకృష్ణాపూర్ ఎస్సై.. భూమేష్ తన సిబ్బందితో కలిసి రామకృష్ణాపూర్ పట్టణంలోనీ పలు కాలనీలలో ఉన్నటువంటి బెల్ట్ షాప్ (మద్యం గొలుసు దుకాణాలు) మీద ఆకస్మిక తనిఖీలు చేయగా, పెద్దగాఎత్తున మద్యం పట్టుబడినట్టుగా ఎస్సై.. భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై.. భూమేష్ మాట్లాడుతూ పట్టణంలో బెల్ట్ షాప్స్ (గొలుసు దుకాణాలు) నడుపుతున్న వారిని పట్టుకున్నామని వారందరి మీద కేసులు నమోదు చేసామని,వారందరి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రామకృష్ణాపూర్ పట్టణంలో ఎవరైనా బెల్ట్ షాపులు పెట్టిన, అక్రమంగా మద్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తమ పద్ధతులు మార్చుకోకపోతే కేసులు నమోదు చేస్తూ, బైండో వర్ కూడ చేస్తామని, ఇకనైనా బెల్ట్ షాపులు మూసివేసుకోవాలని లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలో ఎస్సై.. భూమేష్ తో పాటుగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిచ్కుందలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘనంగా శంకుస్థాపనలు చేశారు.అందులో భాగంగా కల్వర్టుల నిర్మాణం, వరద నీటి నివారణ పనులు, మురికి నీటి కాలువల నిర్మాణం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం వంటి పలు కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు..సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.. అభివృద్ధి పనులలో నాణ్యతకు పెద్దపీట వేస్తూ, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు..



### తొర్రూర్ పట్టణ ఆరవ డివిజన్ లో ఘనంగా

## ముగ్గుల పోటీ కార్యక్రమం...

**మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జనవరి 13.** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆరవ వార్డు అంబేద్కర్ నగర్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆరవ వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, వార్డు ఇన్చార్జి ఈదురు ఐలయ్య, కేతిరెడ్డి సోమ నర్సింహారెడ్డి,గద్దల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మంగళ పెల్లి ఆశయ్య, పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, భూక్య అరుణ్, మంగళపల్లి నాగరాజు, మంగళ పెల్లి వినయ్ కుమార్,మంగళ పెల్లి సుధాకర్, తొల్ల కృష్ణ, చిలుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం...







**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రీడలను ప్రోత్సహించాలని, విద్యార్థులు యువత క్రీడల్లో రాణించి ఉన్నంత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో సంక్రాంతి క్రీడ సంబరాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికిజనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు లకవత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ,ఎస్సై హమీద్, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమి రేపటి విజయానికి నాంది పలుకుతాయని అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ చీరల పంపిణీ చేయడం జరిగిందని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రగతి క్లబ్ ఆర్గనైజర్ పోచంపల్లి శ్రీనివాస్ ,మండల యూత్ ఉపాధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు,సమ్మేశ్వర్ , మహేష్, అఖిల్ మాల, శివ, శ్రీకాంత్, అభి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన సర్పంచ్



**మన సాక్షి గొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలం.** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రీడలు ముగ్గుల పోటీలను గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు ఘనంగా ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్చన్నపేట ఎస్సై హమీద్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు గ్రామ స్థాయిలోనే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు, సర్పంచ్ రాములు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను గ్రామంలో క్రీడలతో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు యువతను క్రీడల, వైపు ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు, గ్రామంలో మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనడం ఆనందియమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ, సెక్రెటరీ భరత్ కుమార్, ఉప సర్పంచ్ మల్లయ్య ,కొల్ల నర్సిరెడ్డి , మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి,చల్లా సురేందర్ రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, నరేష్ కరుణాకర్, దామెర సురేష్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.





### హనుమాన్ నగర్ కాలనీ సమస్యల పై గౌరవ పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ గారి దృష్టికి

## తీసుకెళ్లడం జరిగింది......

(**మన సాక్షి గొంతుక** కూకట్పల్లి/జనవరి 13: )శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి మండల్ హనుమాన్ నగర్ కాలనీ లో సమస్యలను డ్రైనేజ్ సమస్యలు,రోడ్ల సమస్య వాటర్ పైపులైన్ ఎక్స్చేంజ్ నాలపై ప్రహరీ గోడ విద్యుత్ స్తంభాలు కమ్యూనిటీ హాల్ స్లాప్ వంటి సమస్యలను గౌరవ పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు వీటిపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం. విఠల్ ప్రధాన కార్యదర్శి బి.విటల్ కోశాధికారి పి.వీరేష్ సీనియర్ నాయకులు టైల్స్ శ్రీను కాశీం యాదవ్ ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు...



### దిశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ముగ్గుల పోటీలు.

**మన సాక్షి గొంతుక.. జనవరి 13,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు..**మండల కేంద్రంలో.. మంగళవారంసంక్రాంతి పండుగను పురస్కరించుకొని దిశ వెల్ఫేర్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ జిల్లా అబ్జర్వ్ వైజర్ మద్దెల అన్నపూర్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల సెంటర్లో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఆ ప్రాంతం నుండి సుమారు 100 మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులను వేశారు. రంగురంగుల రంగవల్లులు పలువురును ఆకర్షించాయి. ఈ పోటీలలో గెలుపొందిన ఆగు అడపా భవాని మొదటి బహుమతిని దక్కించుకోగా తోట శ్రీవల్లి ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగడి రమణ పసుపులేటి మేరీ స్పందన పాల్గొన్నారు.



### మునికానిగూడెం గ్రామ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**గుర్రంపోడు మండలం మునింకానిగూడెం గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి రాజు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో సంతోషాన్ని, ఐక్యతను, సంప్రదాయ విలువలను చాటిచెప్పే పండుగ అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఇంటా పండుగ వెలుగులు నిండాలని, పంటలు పండాలని, కుటుంబాలు సంతోషంగా ఉండాలని కోరారు.